

# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 05 | జూన్ | 2023 | పేజీలు : 8









# శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత

ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యం
రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం

2 లో

# తెలంగాణ పోలీసులు దేశానికి రోల్ మోడల్

2 లో



- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- సురక్ష దినోత్సవంలో భాగంగా పోలీసుల భారీ ప్రదర్శన
- అలరించిన డాగ్ షో




# పర్యావరణంపై ఏదీ శ్రద్ధ

- ప్రకటనలకే హరితహారం
- నర్సీలలో ఎండిపోతున్న మొక్కలు
- గ్రీన్ వనంగా భద్రాచలం
- నేడు ప్రపంచ పర్యావరణం దినోత్సవం

**భద్రాచలం, జూన్ 4 (మనం న్యూస్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం అనగానే మన మనసులో ఏదో తెలియని ఆనందం కలుగుతుంది. ఎందుకంటే మనం నిత్యం ప్రకృతితో అటాచ్ అయి ఉంటాం. చిన్నప్పుడు స్కూళ్లలో మొక్కలు నాటుతాం. అలాంటి కార్యక్రమాల్లో పాల్గొని... ఓ మంచి పని చేసిన ఫీల్ పొందుతాం. ఆ ఫీల్ మనలో ఎప్పటికీ ఉంటుంది. ప్రకృతిని ప్రేమించడం కంటే గొప్ప విషయం ఏముంటుంది.. అలా ప్రేమిస్తే... పర్యావరణానికి హాని చెయ్యలేం. సో.. ఈ సందర్భంగా కొన్ని విషయాలు మాట్లాడుకుందాం. ప్రతి సంవత్సరం జూన్ 5 రాగానే... ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుంది. ఎందుకంటే అది ప్రపంచ పర్యావరణ దినోత్సవం కాబట్టి. ఈ రోజున ప్రపంచ దేశాలన్నీ పర్యావరణం గురించి మాట్లాడుతాయి. భూమికి కలుగుతున్న రకరకాల కాలుష్యాలను ఎలా తగ్గించాలో చర్చిస్తాయి. ఏం చెయ్యాలో ఆలోచిస్తాయి. తీర్మానాలు చేస్తాయి. అవగాహనా కార్యక్రమాలు జరుపుతాయి. ఇవన్నీ ఏటా జరిగేవే. మరి నిజంగానే భూమిని మనం కాపాడుతున్నామా? అంటే లేదు అన్నదే సమాధానం. 1972లో తొలిసారి ప్రపంచ పర్యావరణ దినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఆ రోజు.. మానవ పర్యావరణం అనే అంశంపై స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్లో పెద్ద కాన్ఫరెన్స్ పెట్టింది. 1974లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిపింది. చిత్రమేంటంటే... ఇలాంటి రోజు వచ్చినప్పుడు దేశాలన్నీ 2లో..

# కాంగ్రెస్‌లోకి వద్దు... ప్రజాశాంతి పార్టీలోకి రండి

**ఉప ముఖ్యమంత్రిని చేస్తా..**
**మాజీ ఎంపీ పొంగులేటికి కెఏ పాల్ ఆఫర్**
**ఖమ్మంలో పార్టీ కార్యాలయం ప్రారంభం**



**ఖమ్మం, జూన్ 4(మనం బ్యూరో) :** కాంగ్రెస్‌లోకి వద్దు...ప్రజా శాంతి పార్టీలోకి రండి. రాబోయే ఎన్నికల్లో నేను సిఎం అవుతా. నిన్ను ఉప ముఖ్య మంత్రిని చేస్తాఅంటూ మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కేఏ పాల్ ఆఫర్ ప్రకటించారు. దేశంలో కాంగ్రెస్ 4 సీట్లు గెలిచే పరిస్థితిలో లేదని అన్ని రాష్ట్రాల లో బలం తగ్గిందని, కర్ణాటకలో క్రైస్తవులు మద్దతుతో గెలిచిందని అన్నారు. ఖమ్మంలోని ప్రభాత్ టాకీస్ సమీపంలో ప్రజా శాంతి పార్టీ కార్యాలయాన్ని కెఏ పాల్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత పార్టీ పెడితే పొంగులేటి నష్టపోతారు. లక్ష కోట్లు ఉన్న గాలి జనార్దన్ రెడ్డి ఒక్క సీటుకే పరిమితమయ్యారు. అలాగే దేశంలో కాంగ్రెస్ 50 యేళ్ల అయిన అధికారంలోకి 2లో..

# శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత

## ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన కర్తవ్యం
## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సుర‌క్షా దినోత్సవం



**ఖమ్మం, జూన్ 04(మనం బ్యూరో) :** రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, ప్రజల భద్రతే ప్రధాన కర్తవ్యం గా పోలీస్ వ్యవస్థ నిర్విరామంగా పని చేస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ, జిల్లా పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అధ్వర్యంలో ఆదివారం చేపట్టిన సురక్ష దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్అర్అండ్ బిజిఎన్అర్ కాలేజ్ గ్రౌండ్స్ నుండి చేపట్టిన పోలీసుల వాహనాల ర్యాలీని మంత్రితో పాటు ఎంపీలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు జెండా ఊపి ప్రారంభించారు. కాలేజ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ర్యాలీ ఇల్లందు సర్కిల్, ఐటి హబ్, జిల్లా కోర్టు, ఇందిరా నగర్ సర్కిల్, మీదుగా చెన్నై షాపింగ్ మాల్, జెడ్పీ సెంటర్, జమ్మి బండ, తుమ్మల గడ్డ, చర్చ్ కాంపౌండ్, శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ పోలీస్ కమాండ్ కంట్రోల్, బోస్ బొమ్మ సెంటర్, గ్రైన్ మార్కెట్, హర్కర బావి సర్కిల్, గణేష్ గంజ్, గాంధీ చౌక్, పి ఎస్ అర్ రోడ్, నయా బజార్, కాల్వోడ్డు, జూబ్లీ క్లబ్, మయూరి సెంటర్ మీదగా పాత బస్ స్టాండ్ వరకు భారీ సాగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా, నేరాలు, సైబర్ క్రైమ్ వంటి సాంకేతికతో ముడిపడి ఉన్న నేరాల వంటి సవాళ్ళను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం సర్వసన్నద్ధమై ఉందన్నారు. మహిళల భద్రత విషయంలోనూ హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తున్నదని అందుకు తగు ప్రణాళికలు చేసి విజయవంతంగా అమలు చేస్తున్నదన్నారు. ఖమ్మం జిల్లాలో పోలీస్ పని తీరు అద్భుతంగా ఉందని వారి సేవలను మంత్రి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ పటిష్ట నిర్ణయాల వల్ల అరాచక శక్తులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపడం జరిగిందన్నారు. తెలంగాణా పోలీస్ శాఖ శాంతి భద్రతల నిర్వహణలో అద్భుతంగా పని చేస్తోందని, దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. ఖమ్మంను కమిషనరేట్ గా చేసుకుని ప్రజల భద్రతతో పాటు శాంతి భద్రతలో అద్భుతంగా పని చేస్తుందన్నారు. కమిషనరేట్ ఏర్పాటు వల్లే నేరాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సేవలను మన రాష్ట్రంలో పోలీస్ శాఖ అందిస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోలీస్ సేవ అనేది ప్రముఖమైందన్నారు. స్నేహపూర్వక పోలీస్ వ్యవస్థకు చిరునామాగా మన తెలంగాణ పోలీస్ వ్యవస్థ నిలిచిందన్నారు. ఖమ్మం ప్రజానీకానికి నిస్వార్థమైన సేవలను అందించడంలో ఖమ్మం పోలీస్ ముందుందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ 2014 ముందు పోలీస్ స్టేషన్ కి వెళ్లాలంటే ఇనుప కంచె గుర్తొచ్చే రోజులు మనందరికీ తెలుసునని అన్నారు. ముఖ్యమంత్రి పోలీస్ శాఖ పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పోలీస్ స్టేషన్ల రూపురేఖలే మారిపోయాయన్నారు. ఖమ్మం పోలీస్ కేరాఫ్ ఫ్రెండ్లీ పోలీస్కు చిరునామాగా నిలిచిందన్నారు. జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించు కోవాలన్నారు. ఖమ్మం పోలీస్ లా అండ్ ఆర్డర్ను అదుపులో పెట్టిందన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా జాబ్ మేళాను నిర్వహించి ఖమ్మం పోలీస్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం అయిందన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఖమ్మం పోలీస్...ఖమ్మం పోలీస్ అంటే ఫ్రెండ్లీ పోలీస్...అనే తరహాలో ఖమ్మం పోలీస్ శాఖ ప్రజా సేవకై పనిచేస్తుందన్నారు. సంఘ విద్రోహక శక్తులను అణగదొక్కేలా, శాంతి భద్రతలను కాపాడటంలోనూ, ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంపొందించేలా ఖమ్మం పోలీస్ తగు చర్యలు తీసుకుందన్నారు. ముఖ్యంగా యువతను సన్మార్గంలో నడిపించేలా ఖమ్మం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అమోఘం అన్నారు. ఎమ్మెల్సీ తాత మధుసూదన్ మాట్లాడుతూ ఖమ్మం పోలీస్ శాఖ ర్యాలీకి ప్రజల్లో వచ్చిన స్పందన చూస్తుంటే పోలీసు వ్యవస్థ ప్రజల్లో ఎంత నమ్మకం పెరిగిందనేది ఇట్టే అర్థమయిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, , డిప్యూటీ మేయర్ ఫాతిమా, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, శిక్షణ కలెక్టర్ లు రాధికా గుప్తా, మయాంక్ సింగ్, డి ఎఫ్ ఓ సిదర్థ విక్రమ్ సింగ్, అదనపు డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఎ సి పి లు రామోజీ రమేష్, గణేష్, సి ఐ లుస్వామి, శ్రీధర్, సత్యనారాయణ, అంజలి, శ్రీనివాస్, అశోక్, చిట్టిబాబు, ఎమ్ టి ఓ శ్రీనివాస్, అడ్మిన్ అర్ ఐ లు రవి, తిరుపతి, సింహాచలం సాంబశివ రావు, సిబ్బంది ఉన్నారు.

# తెలంగాణ పోలీసులు దేశానికి రోల్ మోడల్

- ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు
- సురక్ష దినోత్సవం లో భాగంగా పోలీసుల భారీ ప్రదర్శన – – అలరించిన డాగ్ షో



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 4 (మనంప్రతినిధి) :** తెలంగాణ పోలీసులు దేశానికే రోల్ మోడల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ తో సత్ఫలితాలు తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీసులు దేశానికి రిల్ మోడల్ పోలీసులు క్రింది పోలీసులతో అనేక సత్ఫలితాలు వస్తున్నాయని తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలపడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సురక్ష దినోత్సవ్ వేడుకలలో పెట్రోలింగ్ కార్లు, బ్లూ కోట్స్ వాహనాలు, అగ్నిమాపక వాహనాలతో భారీ ర్యాలీని రేగా ముఖ్య అతిథిగా హాజరై లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వద్ద జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ , జిల్లా ఎస్పీ వినీత్ లతో కలిపి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు, లక్ష్మీదేవి పల్లి సెంట్రల్ పార్క్ వద్ద నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం పాల్వంచ దమ్మపేట సెంటర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఇల్లెందు క్రాస్ రోడ్, గణేష్ టెంపుల్, రైల్వే స్టేషన్ ,సింగరేణి హెడ్ ఆఫీస్ తదితర ప్రాంతాల మీదుగా హేమచంద్రపురం వద్దనున్న పోలీస్ హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ, తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఆయన అన్నారు, పోలీసు ఉద్యోగుల సంక్షేమం కోసం ఉద్యోగుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్ వ్యవస్థని పటిష్టం చేసి, ప్రజల సంక్షేమం కోసం శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలకి సౌకర్యవైన పరిపాలన చేయుటలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం ద్వారా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ పోలీసులు కృషి చేస్తున్నారని అన్నారు. గడిచిన 9 ఏళ్లలో తెలంగాణ పోలీసులు అద్భుతమైన పనితీరుతో దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పిస్తుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా నేత్రాన్ని ఎంతో పటిష్టపరిచి ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మాట్లాడుతూ, పోలీసులు 24 గంటలు ప్రజాసేవలోనే ప్రజల రక్షణ కోసం పనిచేస్తుంటారని, తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 'సురక్ష దినోత్సవ' వేడుకలలో భాగంగా పోలీసు వాహనాలతో దాదాపు 25 కిలోమీటర్ల మేర ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా, ప్రజలంతా మండు టెండను సైతం లెక్క చేయకుండా, సురక్ష దినోత్సవ ప్రదర్శనకు మద్దతుగా నిలవడం చాలా సంతోషంగా ఉందని ఎస్పీ తెలిపారు. అనంతరం హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో డాగ్ షో నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలో భాగంగా బంజారా నృత్యాలు, ఆదివాసి సంప్రదాయ నృత్యాలతోపాటు చిన్నారులచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు , జిల్లా జడ్పీ చైర్మెన్ కోరం కనకయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి , పోలీస్ జిల్లా ఉన్నతాధికారులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణంపై ఏదీ శ్రద్ధ

(మొదటి పేజీ తరువాయి)

భూమిపై ఎంతో ప్రేమ చూపిస్తాయి. మరొకటి రోజు నుంచి కథ మామూలే. భూమికి అత్యంత హాని చేస్తున్నది మనుషులే. ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ రకరకాల కాలుష్యాలను సముద్రాల్లోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య ఉండనే ఉంది. ఇవి చాలనట్లు అధిక జనాభా సమస్య మరొకటి. వీటికి తోడు భూతాపం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు భగ్గుమంటున్నాయంటే కారణం భూతాపమే. తెలంగాణలో 9 ఏళ్లుగా హరితహారంలో కోట్ల మొక్కలు పెంచినా... చల్లదనం రావట్లేదంటే కారణం.. వాయు కాలుష్యం అంతకంటే ఎక్కువగా ఉండటం వల్లే. ఈ భూమిపై ఒకప్పుడు చాలా రకాల ప్రాణులుండేవి. అవన్నీ అంతరించిపోయాయి. ఇప్పటికీ చాలా వాటిని చంపేస్తున్నారు. పక్షులు చూద్దామన్నా కనిపించట్లేదు. తేనెటీగల సంఖ్య తగ్గిపోతోంది. ఫలితంగా ఆహార దిగుబడి తగ్గుతోంది. దిగుబడి పెంచేందుకు పురుగుమందులు, రసాయనాల వాడుతుంటే.. భూమి నాశనం అవుతోంది. సముద్ర జీవుల్ని కూడా బతకనివ్వట్లేదు. భద్రాచలంకి పక్కనే గోదావరి నది ప్రవహిస్తున్న ఒక్క చేప పిల్ల కూడా కనిపించని పరిస్థితి. ప్రభుత్వాల మాటలే తప్ప చేతల్లో పర్యావరణ రక్షణ కనిపించట్లేదని ప్రకృతి ప్రేమికులు ఏటా ఆవేదన చెందుతూనే ఉన్నారు.

**ఫలితాలు ఇస్తున్న గ్రీన్ భద్రాద్రి....**

భద్రాచలం పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలోని ప్రముఖులు, వ్యాపారస్తులు ,ఉద్యోగులు గ్రీన్ భద్రాద్రి పేరుతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు ఆ కమిటీ ద్వారా పట్టణంలోని ప్రధాన రహదారులు కాలనీలలో చెట్లు నాటుతున్నారు. ఇప్పటివరకు కొన్ని వేల మొక్కలు ఈ కమిటీ ద్వారా పట్టణంలో నాటడం జరిగింది. కొన్ని ప్రధాన రహదారులు చెట్లు పెరిగి పాదచారులకు, చిన్న, చిన్న వ్యాపారస్తులకు ఆసరాగా వెలిశాయి. ఈ చెట్ల కింద చాలామంది చిరు వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవడం సంతోషించదగ్గ పరిణామం. ఇప్పటి నుంచే నా ప్రతి ఒక్కరు సంవత్సరానికి 10 మొక్కలు నాటి వాటి సంరక్షణ చేస్తూ చెట్లుగా ఎదిగేంతవరకు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# కాంగ్రెస్‌లోకి వద్దు

(మొదటి పేజీ తరువాయి)

రాదని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే అప్పులు తీరుస్తానని, ఉచిత విద్య అందిస్తానని, రైతు బంధు 10 వేలు ఇస్తామని, వితంతువు లకు 4 వేల ఇస్తామని తెలిపారు. చంద్రబాబుకు దూరంగా జూనియర్ ఎన్‌టిఆర్ ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పగడాల కిషోర్ నాయుడు, శీలం గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత

## ఎంఎల్ఏ సండ్ర వెంకటవీరయ్య

## సత్తుపల్లిలో ఘనంగా సురక్ష దినోత్సవ వేడుకలు

## పోలీసు అమరవీరులకు, ఒడిశా రైలు దుర్ఘటన మృతులకు నివాళి



**సత్తుపల్లి టౌన్, జూన్ 4 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో సురక్షా దినోత్సవాన్ని సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, స్నేహపూర్వక విధానాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సురక్ష దినోత్సవాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా పెట్రోలింగ్ కార్స్, బ్లూ క్లోట్స్, ఫైర్ వెహికిల్స్ నిర్వహించిన ర్యాలీనీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జండా ఊపి ప్రారంభించారు. సత్తుపల్లి పట్టణం నుండి గంగారం గ్రామం వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే సండ్ర పాల్గొన్నారు. సత్తుపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ఫైర్ సిబ్బంది వినూత్న విన్యాస ప్రదర్శనలు సురక్ష దినోత్సవ వేడుకల్లో ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రక్షణ శాఖ పట్ల ఎంతో శ్రద్ధ చూపడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ నేరవిభాగా నియంత్రణలో 2వ స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. నేడు ప్రతి పోలిస్ స్టేషన్ కు కొత్త వాహనాలు అందించి అవాంఛనీయ సంఘటనలకు చెక్ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పెట్రో బైక్ లు,హైవే పెట్రో కార్ లు ద్వారా పోలీస్ శాఖ చాలా ప్రమాదాలు అరికడుతోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో హోం శాఖ పటిష్ట కార్యాచరణను అమలు చేస్తోందన్నారు.



# సురక్ష దినోత్సవ ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

**వైరా, జూన్ 4 (మనం న్యూస్) :** వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైరా కమిషనరేట్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సురక్ష దినోత్సవాన్ని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత , ఫ్రెండ్లీ పోలీస్ షీ టీమ్స్ ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు పోలీస్ శాఖ వారు అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. పోలీస్ డాగ్ వ్యవస్థతో ఎన్నో కేసులు చేధించారని ,పట్టణాల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు ద్వారా ఎన్నో కేసులు పరిష్కరించడానికి మార్గం సుగమైందని తెలియజేశారు. అనంతరం ర్యాలీ పాత సెంటర్ మీదుగా మధిర రింగురోడ్ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు చంద్రావతి, వైరా ఏసిపి యం.ఏ.రెహమాన్, వైరా సీఐ సురేష్, వైరా ఎస్ఐ వీరప్రసాద్ ,కొనిజర్ల ఎస్ఐ శంకర్రావు, చింతకాని ఎస్ఐ, తల్లాడ ఎస్ఐ తిరుపతి రెడ్డి, అన్ని విభాగాల పోలీసులు పాల్గొన్నారు.




# జాతీయోద్యమ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేస్తున్న మతోన్మాదులు

**వైరా, జూన్ 04(మనం న్యూస్) :** దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేస్తూ ప్రపంచీకరణ, స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో దేశ ఆర్థిక సార్వభౌమత్వానికి మతోన్మాదులు ప్రమాదం తీసుకువస్తున్నారని స్వతంత్ర పోరాట స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రత ను కాపాడుకోవాలని చరిత్ర అధ్యాపకులు డాక్టర్ నాగుర్ అన్నారు, ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో వైరా స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో బోడపట్ల రవీంద్ర అధ్యక్షతన జరిగిన సదస్సులో భారత స్వతంత్ర పోరాటం పై నాగుర్ ప్రసంగించారు. జాతీయోద్యమంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని తరగతుల, వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించారని అన్నారు, భారత స్వతంత్ర పోరాటం దేశ ప్రజల్లో చైతన్యం, త్యాగం నింపింది అన్నారు, రైతాంగ, కార్మిక ఉద్యమాలు, జాతీయోద్యమ లో అంతర్భాగంగా నడిచాయని అన్నారు. ఆర్థిక దోపిడి తోపాటు, వివక్షకు వ్యతిరేకంగా జాతీయోద్యమ నాయకులు కృషి చేశారు అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ జాతీయోద్యమం సమయంలో భూమి ఎజెండా ప్రాముఖ్యత లోకి వచ్చిందని, గాంధీజీ కూడా సాగు దారు లకు భూమి పై హక్కు ఉండాలని కోరారని, మత, కుల, ప్రాంత భావానాలకు అవకాశం లేకుండా భారత జాతి ఐక్యత తో వలస పాలన కు వ్యతిరేకంగా జాతీయోద్యమం కొనసాగిందని అన్నారు. అన్నాడు బ్రిటిష్ ప్రభుత్వం కు అనుకూలంగా వ్యవహరించిన సంస్థలు, వ్యక్తులు వాటి వారసులు నేడు జాతీయోద్యమ నాయకులు పై తప్పుడు ప్రచారం చేస్తూ దేశమంతటా విద్వేషం నింపుతున్నారని అన్నారు . దేశ సమైక్యత సమగ్రత కోసం కృషి చేయాలని మణిపూర్ లో సోదర భావంతో కలిసి జీవిస్తున్న తెగల మధ్య ఓట్ల రాజకీయం కోసం చిచ్చు పెట్టిన పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు పారుపల్లి కృష్ణారావు మందడుపు రామారావు, నారికొండ అమరేంద్ర వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తం, మల్లెంపాటి ప్రసాద్,రాచభంటి భద్రిన్న, పైడిపల్లి సాంబశివరావు, రుద్రాక్షల నరిసింహ చారి, గుమ్మా నరిసింహరావు, హరి వెంకటేశ్వరావు, గొల్లపూడి ప్రకాశరావు, పారుపల్లి శ్రీనాధ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోలీస్ సురక్ష దినోత్సవం

**మధిర,జూన్ 4(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పోలీస్, ఖమ్మం కమిషనరేట్ మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ సురక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్ మధిర నందు సిఐ మురళి ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోలీస్ వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పరిష్కరించబడిన సమస్యలు ఉదాహరణకు డయల్ 100, షీ టీం, బ్లూ కోర్ట్ , సైబర్ క్రైమ్ ,ఫ్రెండ్లీ పోలీస్ మొదలైన అంశాలను గురించి ఎస్ఐ సతీష్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, యువత పాల్గొన్నారు.





# స్విమ్మింగ్ నేర్చుకున్న వారికి మెడల్స్ అందజేత

**వైరా టౌన్, జూన్ 4(మనం న్యూస్) :** మిషన్ భగీరథ ప్రాజెక్ట్ బిల్డింగ్ వైరా చెరువు దగ్గర వైరా స్విమర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతి అనంతరాములు మెమోరియల్ స్విమ్మర్ అవార్డుల కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతనిప్పు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సభలో వైరా సీఐ టీ.సురేష్, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పాల్గొని వేసవి సెలవుల్లో స్విమ్మింగ్ నేర్చుకున్నటువంటి విద్యార్థులు సుమారు 120 మందికి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఈత నేర్చుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉంటారని, ఫిట్నెస్ పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఊరుకొండ వెంకటేశ్వరరావు, సెక్రటరీ ధూళిపాల నరసింహారావు, సభ్యులు పెద్దిరెడ్డి రామకృష్ణ, బండారుపల్లి రవీంద్రబాబు, పెద్దప్రోలు లక్ష్మయ్య, శ్రీ చావా శ్రీనివాసరావు, ఈత నేర్పిన గురువులు కంకణాల అర్జున్ రావు, ఊరుకొండ శ్రీనివాస్ రావు, ఏలూరు వెంకటేశ్వరరావు, ఏలూరు రాంబాబు, రాచకొండ నాగరాజు, దరిపల్లి మధు, టీచర్ సత్యేంద్ర, సాదా వంశీ కృష్ణ ,కె.పి. దాసరి హరీష్, సతీష్, పరుచూరి రాముపాల్గొన్నారు.



# సింగరేణి సంబరాల ఏర్పాట్లు పరిశీలన

**సత్తుపల్లి టౌన్, జూన్ 4 ( మనం న్యూస్ ):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగముగా నిర్వహించే సింగరేణి సంబురాలు ఏర్పాట్లను కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేష్ ఆదివారం పరిశీలించారు. సత్తుపల్లి జేవిఆర్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో సోమవారం న నిర్వహించే సింగరేణి సంబురాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిఎం జక్కం రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు, గవర్నమెంట్ అధికారులకు, ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సివిల్, వర్క్ షాప్, పర్సనల్, సెక్యూరిటి, అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా కార్యక్రమాలను వీక్షించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సెక్యూరిటి విభాగం ప్రత్యేక చొరవ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జక్కం రమేష్, ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటుజిఎం కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ రఘురామి రెడ్డి, ఏజిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, డిజిఎం సివిల్ రామ కృష్ణ, జేవిఆర్ఓసి పిఓ వెంకటాచారి, వికేఓసి పిఓ శ్రీరమేశ్, ఎస్ఈ(సివిల్) మదీనా బాషా, సెక్యూరిటి ఆఫీసర్ రమణా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**దమ్మపేట, జూన్ 4(మనం న్యూస్) :** దమ్మపేట మండలం దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు 3తరగతి నుండి 9వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, 10వ తరగతి తెలుగు మీడియం అడ్మిషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ఉచిత దుస్తులు, భోజనం, డిజిటల్ ఎడ్యుకేషన్, ఉచిత విద్యను అందించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు.

# కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్



**మధిర,జూన్4(మనం న్యూస్):** కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పేర్కొన్నారు. హాథ్ సే హాథ్ జోడోయాత్ర లో భాగంగా దేశినేనిపాలెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూమాటి నర్సిరెడ్డి, ఆవుల కిరణ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయబోయే పథకాలు రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కిందన్నారు. ఇకపై మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల ఆర్థిక సహాయం, రైతు పంటకు గిట్టుబాటు ధర,రైతుకు పెట్టుబడికి ఎకరాకు 15000 ఆర్థిక సహాయం,కాంగ్రెస్ ప్రభుత్వంలోకి రాగానే 500 లకే గ్యాస్ సిలిండర్ఇస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, గ్రామ కాంగ్రెస్ నాయకుడు తూమాటి నవీన్ రెడ్డి,మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు పారుపల్లి విజయ్ కుమార్ సంపసాల రామకృష్ణ, ఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రి, జమీల్ పాషా, సందీప్ కుమార్, బొల్లెపోగు సత్యానందం,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆవుల శీను, కంచం రామకృష్ణ, మారెల్లి బాలు, జినుగు నాగరాజు, కూపెల్లి ఉమాశంకర్ శాఖమూరి, శాకమురి చిన్న శేషయ్య, శాఖమూరి రామారావు, రంగిశెట్టి శ్రీనాథ్, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఒడిశా రైలు ప్రమాదం మృతులకు నివాళి

## తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం, మే 4 (మనంప్రతినిధి):** ఒడిస్సా రాష్ట్రంలో మూడు రైళ్లు ఢీకొన్న దుర్ఘటనలో సుమారు 300 మంది మృతి చెందడం, 1000 మందికి పైగా గాయపడటం పట్ల తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టి వి పి ఎస్) వ్యవస్థాపకులు, వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్(వి జేఏసి) సతీష్ గుండపునేని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆదివారం ముర్రేడు వాగు బ్రిడ్జి నుండి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకేసారి మూడు రైళ్లు ప్రమాదానికి గురి కావడం, సుమారు 300 మంది మరణించడం, 1000 మంది గాయాల పాలవడం రైల్వే చరిత్రలో మూడవ అతిపెద్ద ప్రమాదంగా నమోదు కావడం చాలా బాధాకరమని అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు రైల్వే శాఖ 20 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ దస్తగిరి, దివ్యాంగ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు మాలోత్ జగ్గు దాస్, సంఘ ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్, కళా బాబు రెడ్డి, నాగేశ్వరరావు, సాయిబాబా, గట్ల రమేష్, శైలజ, సున్నం కరుణాకర్, చాంద్ పాషా, రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండాను మోయని వ్యక్తిని ఎమ్మెల్యేని చేసాం

## నమ్ముకొని గెలిపించిన కాంగ్రెస్ కార్యకర్తలను వెన్నుపోటు పొడిచాడు

## ఎప్పటికైనా పాలేరు గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

## ఆత్మీయ సమ్మేళనంలో ఘాటైన వ్యాఖ్యలు చేసిన రాయల



**తిరుమలాయపాలెం, జూన్ 4(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గంలో జరిగిన 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బీఫామ్ తెచ్చుకున్న వ్యక్తికి కనీసం కాంగ్రెస్ జెండా మోయటం కానీ కాంగ్రెస్ జెండాను చూడటం కానీ తెలియదని, అయినా గెలిపిస్తే పార్టీకి ద్రోహం చేశాడని పాలేరు నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం సమీపంలో రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన తిరుమలాయపాలెం కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో ఎప్పటికైనా ఎగిరేది కాంగ్రెస్ జెండా నేనని, పాలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అన్నారు. ఐదు నెలల్లో జరగనున్న కురుక్షేత్ర యుద్ధానికి కాంగ్రెస్ సైనికులు సిద్ధమయి తెలంగాణలో రాజ్యమేలుతున్న రాక్షస పాలనను అంత మోదించాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అధికారంలోకి వస్తుందని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ధరణి పెద్ద మోసమని, ఎవరో ఆధీనంలో తన భూముల్ని పట్టాలు చేసేందుకు ధరణి తీసుకొచ్చారని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్క ఆమె కూడా నెరవేర్చలేదని రైతులకు రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం మాటలకే పరిమితం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని విమర్శించారు. పాలేరు ప్రజలు ఎంతో చైతన్యవంతులని వెన్నుపోటు పొడిచిన వ్యక్తిని విశ్వసించరని కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇస్తే పాలేరు నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తనను ఆశీర్వదించాలని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుండి పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు రాయల నాగేశ్వరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువను కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, కళ్లెం వెంకటరెడ్డి పోట్ల కిరణ్ మాజీ సర్పంచ్ భాను వెంకన్న రేఖ ముత్తయ్య ప్రముఖ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య పాలేరు డివిజన్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోహన్,ఎంపీటీసీ లు గుగులోత్ పాపా నాయక్ లింగయ్య రజిత శ్రీనివాస్ సర్పంచ్ లు బొబ్బిలి భరత్ చంద్ర బైర మౌనిక మహేష్ జూలకంటి సాగర్ రెడ్డి రాములు మాజీ ఎంపీటీసీ లు మాజీ సర్పంచ్ లు వివిధ మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు ఏమి చేశారని ఉత్సవాలు???

## ప్రశ్నించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపంథా పార్టీ



**ఇల్లందు, జూన్ 04 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం ముకుందాపురం లో ఆదివారం సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ ముద్రించిన కరపత్రాలను మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నరసయ్య, డివిజన్ కార్యదర్శి నాయినిరాజు పంపిణీ చేసి ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రం లో నీళ్లు, నియామకాలు, నిధుల,పేరు తోఅధికారం లోకి వచ్చిన కేసీఆర్, ప్రభుత్వం తెలంగాణ ప్రజలను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్సీ ఎస్టీలకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు. డబుల్ బెడ్ రూములు కట్టిస్తామన్నారు. ఇంటికోఉద్యోగంఇస్తా మన్నారు. నిరుద్యోగ భృతి, రేషన్ కార్డులు, ఇంకా తదితరహామీలు ఏమి నెరవేరకుండానే తిరిగి దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడన్నారు. కెసిఆర్ మోసపు వాగ్దానాలను ఎండగ ట్టాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో పార్టీ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, జిల్లా నాయకులు బుర్రవెం కన్న, ఆర్ బోస్, భాస్కర్ దుర్గారావు వీరస్వామి తదితరులు పాల్గొన్నా రు.

# ' సింగరేణి సంబరాలకు' ముస్తాబవుతున్న ప్రకాశం స్టేడియం



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 4 (మనంప్రతినిధి) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే సింగరేణి సంబురాల కోసం కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియం ముస్తాబవు తోంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తారీఖు నుండి జూన్ 22 వ తారీఖు వరకు నిర్వహించే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా, సోమవారం నిర్వహించనున్న సింగరేణి సంబురాల ఏర్పాట్లను సింగరేణి అధికారులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలను వీక్షించడానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణి సివిల్, వర్క్ షాప్, పర్సనల్, సెక్యూరిటి, అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అదే విధంగా కార్యక్రమాలను వీక్షించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సింగరేణి సంబరాలలో భాగంగా సోమవారం ఉదయం 8 గంటల 45 నిమిషాలకు సింగరేణి హెడ్ ఆఫీస్ నుంచి ప్రకాశం స్టేడియం వరకు తెలంగాణ రన్ నిర్వహిస్తారని, అనంతరం పతాకావిష్కరణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

# నగల దుకాణంలో భారీ చోరీ



**సుజాతనగర్, జూన్ 4(మనం న్యూస్) :** మండలంలోని భవాని జువెలర్స్ నందు ఈ నెల ఒకటో తారీఖున దుండగులు షాపు వెనకవైపు ఉన్న గోడకి రంధ్రం చేసి షాపులోకి వెళ్లి సుమారు 50 లక్షల విలువైన బంగారు నగలను అపహరించిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. భవాని జ్యువెలర్స్ యజమాని అలువాల శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల ఒకటో తారీకు యజమాని ఊర్లో సమయంలో సుమారు అర్ధరాత్రి సమయంలో దుండగులు షాపు వెనుక భాగంలో ఉన్న గోడను పగలగొట్టి షాపు లోపలికి ప్రవేశించారు. గ్యాస్ కట్టర్లతో లాకర్ని తెరిచి సుమారు 50 లక్షల విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి సిఐ సత్యనారాయణ, ఎస్ఐ పండగ తిరుపతి రావు చేరుకొని షాపును పరిశీలించారు. వివరాలు తెలుసు కొని క్లూస్ టీమ్ ని పిలిపించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. ఎస్ఐ తిరుపతి రావు సీసీ కెమెరా దృశ్యాలని పరిశీలించారు. ఇందులో పాల్గొన్న దుండగులు ఇద్దరూ వేరే రాష్ట్రానికి చెందిన వారిగా అనుమానిస్తున్నారు.

# వడదెబ్బతో ఒకరు..గుండెపోటుతో మరొకరు మృతి

## పలువురి సంతాపం





**పెద్దవంగర, జూన్ 4(మనం న్యూస్) :** వడదెబ్బతో ఒకరు, గుండెపోటుతో మరొకరు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఈదురు చంద్రయ్య(58) తనకున్న మేకలను కాసుకుంటూ జీవనోపాధిని పొందుతున్నాడు. గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి వడగాలు వీయడంతో వడదెబ్బ తగిలి శనివారం రాత్రి మరణించాడు. దీనితో ఆ కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చంద్రయ్య మృతదేహాన్ని బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పోచారం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మద్దేల శ్రీనివాస్ తండ్రి చిన్న సోమయ్య(65) గుండెపోటుతో మరణించారు. వారి పార్థివదేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దంతాలపల్లి ఉపేందర్, గ్రామ మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు దండుగల ఎల్లయ్య, మైనార్టీ సెల్ ప్రచార విభాగం నాయకులు ఎస్ కే సైదులు, తాపీ యూనియన్ మండల అధ్యక్షులు భాషబోయిన యాకయ్య, వార్డు సభ్యులు దంతాలపల్లి ఎల్లయ్య, నాయకులు తురక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శన



**కురవి, జూన్ 4(మనం న్యూస్) :** శ్రీమత్ ఖాద్రి లక్ష్మినరసింహ్మాహ స్వామి నృత్య నీరాజనం 2023 సందర్బంగా, కదిరి లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానం లో, శ్రీ సత్య సాయిబాబా జిల్లా, ఆంధ్రప్రదేశ్ వండర్ బుక్ అఫ్ రికార్డు, అభిజ్ఞ నృత్యాలయం హిందూపురం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లో శాస్త్రీయ నృత్య పోటీలను ఆదివారం ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల నుండి కళాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కురవి మండల కేంద్రానికి చెందిన ముంజాల అర్చన తెలంగాణ నుండి ఈ కార్యక్రమంలో పాల్గొని అద్భుతమైన శాస్త్రీయ నృత్య ప్రదర్శన, భరతనాట్యం ప్రదర్శించింది. ఆరు సంవత్సరాల వయసులోనే అద్భుతమైన నాట్య ప్రదర్శనకు గాను వండర్ బుక్ అఫ్ రికార్డు లో అర్చన కు అవకాశం కలిపించి ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డు ప్రశాంస పత్రాన్ని నిర్వాహకులు అందచేవారు. అభిజ్ఞ నృత్యాలయం అర్చన కు 'నాట్య కళా ప్రతిభ 'అవార్డు తో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు డా. పెదబల్లి వెంకటరెడ్డి, మాజీ శాసనసభ్యులు యమ్. ఎస్ పార్ధసారధి, అభిజ్ఞ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేర పరిశోధనకు దిక్సూచిగా తెలంగాణ

## ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , కల్లూరు ఏసిపి రామానుజం





**సత్తుపల్లి, జూన్ 04(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు భాగంగా నేడు సురక్ష దినోత్సవం పురస్కరించుకొని సత్తుపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఏసిపి రామానుజం ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ముందుగా విధి నిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు, ఒరిస్సా రైలు ప్రమాదంలో మృతి చెందిన మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లో లాఠీపట్టకుండా శాంతిభద్రతలు పర్యవేక్షిస్తున్న వ్యవస్థ పోలీసు వ్యవస్థని, పోలీస్ శాఖ లో 33 శాతం రిజర్వేషన్ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం సి టీమ్స్ ఏర్పాటు చేసి డైల్ 100 ద్వారా మహిళల భద్రతను కల్పించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పారన్నారు, సైబర్ నేరగాళ్లు నేర పరిశోధనలకు తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, సైబర్ కేసులు ఒక కోటి 15 లక్షల కేసులు పరిష్కరించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు, రాష్ట్రంలో 8500 సీసీ కెమెరాలతో హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సింగరేణి నిధుల నుంచి పది లక్షల రూపాయలు సీసీ కెమెరాలు నిర్వహణకు ఎమ్మెల్యే నిధి నుంచి పది లక్షల రూపాయలు త్వరలో అందజేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు, అనంతరం పెట్రోలింగ్ కార్స్, బ్లూ క్లోట్స్, ఫైర్ వెహికల్స్ ను ర్యాలీని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జండా ఊపి ప్రారంభించి సత్తుపల్లి పట్టణం నుండి గంగారం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు, ర్యాలీ లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఫైర్ సిబ్బంది వినూత్న విన్యాసం ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది, ఈ కార్యక్రమంలో 15వ బెటాలియన్ కమాండెంట్, జమీర్ షాషా, కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీవో సుభాషిని, మున్సిపల్ కమిషనర్ కె సుజాత, సింగరేణి జేవిఆర్ఓ సి పి ఓ వెంకటాచారి, వెహికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ , ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజర్ అధికారి శ్రీనివాసరావు, పెనుబల్లి రూరల్ సీఐ ఎనొక్, సత్తుపల్లి పట్టణ సిఐ కరుణాకర్, ఎస్సై రాము, సూరజ్, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, పెనుబల్లి ,వేంసూరు, కల్లూరు,మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, పోలీస్, ఫారెస్ట్ , బెటాలియన్ అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,........

# మనం మహబూబాబాద్

## సి సి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపిపి



**కురవి, జూన్ 04 (మనం న్యూస్) :** కురవి మండలం నేరడ గ్రామం ప్రధాన రహదారి నుండి కాటమయ్య గుడి వరక ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎంపీపీ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపిపి గుగులోత్ పద్మావతి రవినాయక్ ప్రారంభించారు. ఈ మేరకు గౌడ సంఘం వారు ఎమ్మెల్యే ,ఎంపీపీ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ గుండోజు శ్రీనివాస్,బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఉప సర్పంచ్ మామిడాల హేమంత్, పార్టీ అధ్యక్షులు మల్లెపాక మధు,నీలం నాగరాజు,గాదెగానికాంతయ్య, మదూరి యాకయ్య, కొత్తనరేష్, మడ్డిసత్యమూర్తి, ,మడ్డిమేఘరాజు, కొయ్యల సత్యం, రామ్మూర్తి, యాలాద్రి, శ్రీకాంత్, నారాయణ, యాకయ్య,మాళోత్ రమేష్, బుచ్చిరాములు, వెంకన్న, రమేష్, లింగన్న, గుగులోతు వీరన్న,ఇరుగు నాగరాజు,సైదులు తదితరులు పాల్గొన్నారు..

## ఇండ్ల పట్టాల కోసం దరఖాస్తుల స్వీకరణ

**కురవి, జూన్ 04 (మనం న్యూస్) :** కురవి మండలం గుండ్రాతి మడుగు గ్రామం పెద్ద తండా గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 108, 109లోని మొత్తం విస్తీర్ణం 1:20 గుంటలు ప్రభుత్వ భూమిని అర్హులైన పేద ప్రజలకు 75 గజాల చొప్పున ఇండ్ల పట్టాలు కోసం దరఖాస్తుల స్వీకరించారు. వీటిని పరిశీలించి సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ నందు గ్రామసభ ద్వారా లబ్ధిదారులు ఎంపిక చేయనున్నట్లు ఎంపీపీ పద్మావతి రవి నాయక్ జడ్పిటిసి బండి వెంకటరెడ్డి, సర్పంచ్ ప్రసాద్ తెలిపారు. వార్డ్ మెంబర్లు, పెద్దతండ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు, అందరూ హాజరు కావాలని కోరారు.

## ఎంపీ మాలోత్ కవితకు యాదవ కులసంఘం బాధ్యులు ఆహ్వానం



**కురవి, జూన్ 04 (మనం న్యూస్):** కురవిలో యాదవ సంఘం వారు నిర్మించిన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా భారస జిల్లా అధ్యక్షురాలు, మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత కు యాదవ కులసంఘం బాధ్యులు ఆహ్వాన పత్రం అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ ఖర్చుల నిమిత్తం 20,000 వేల రూపాయల విరాళాన్ని ఎంపీ అందచేశారు. గంగమ్మ తల్లి గుడి నిర్వాహకులు నదునూరి మహేష్, పుణ్యబోయిన రాము, కాట్యాల వీరన్న, బాలరాజు, మరియు యాదవ కుల సభ్యులు ఆహ్వాన పత్రిక అందించారు.

## బిజెపి బూత్ లెవెల్ సమావేశం

**మధిర,జూన్4(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలంలో జమలాపురం, వెంకటాపురం కండ్రిక, సత్యనారాయణ పురం, గట్లగౌరారం గ్రామాలలో బూత్ ససేక్తి కరణ్ 258,259,263,264, శక్తి కేంద్ర ఇంచార్జిలు మరియు బూత్ అధ్యక్షులు లతో సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశానికి ముఖ్యలు మధిర నియోజకవర్గం విస్తారాక్, ఫుల్ టైమర్ రవిచంద్ పాల్గొని కమిటీ వివరాలు సంస్తాగతంగా పార్టీ నిర్మాణం బూత్ స్థాయి లో బలోపేతానికి పని విభజన తదితర అంశాలు మాట్లాడటం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నూతక్కి నరసింహారావు,ఎర్రుపాలెం మండల ఇంచార్జి, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు, మండల అధ్యక్షులు ముక్కపాటి శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి మరియు ఎస్సీ మోర్చా నియోజకవర్గం ఇంచార్జి దేవరకొండ కోటేశ్వరరావు,శక్తి కేంద్ర ఇంచార్జి మరియు మండల ప్రధాన కార్యదర్శి పిట్టల గోపాలరావు, శక్తి కేంద్ర ఇంచార్జి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వేములకొండ వెంకటరామ కృష్ణారావు రాము గౌడ్, మండల ఉపాధ్యక్షులు ధనుంజయ శర్మ, శక్తి కేంద్ర ఇంచార్చ్ శివమణి రెడ్డి, కన్నా రామకృష్ణ,బూత్ అధ్యక్షులు కొంగాల గోపాలరావు, తల్లపురెడ్డి కృష్ణ రెడ్డి, ధరావత్ గోపి,భూక్యా కోటి, స్వర్ణ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్షగొంతుకల రణనినాదమే 'ప్రజాగర్జన బహిరంగ సభ

## – ప్రజా సమస్యల ఎజెండాను పాలకులముందు ఉంచుతాం
## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
## – 'ప్రజాగర్జన బహిరంగ సభ' ప్రచార వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 4 (మనంప్రతినిధి) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న నిర్వహిస్తున్న ప్రజాగర్జన బహిరంగ సభ లక్ష గొంతుకల రణనినాదమని, పాలకులు ప్రజా సమస్యల ఎజెండాపై స్పందించకుంటే పోరాట ఉధృతిని పెంచి పాలకుల్లో వణుకు పుట్టిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. జూన్ 11న భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచార వాల్ పోస్టర్లు, కరప్రతాలను ఆదివారం చుంచుపల్లి మండలం, గౌతంపూర్ కాలనీ సింగరేణి కార్మిక ప్రాంతంలో ఆవిష్కరించి విడుదల చేశారు. అనంతరం మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, పెనుబల్లి, పెనగడప, ఇంక్లైన్ల ఏరియా, ఉమ్మడి చుంచుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలు, బస్తిలు, కార్మిక క్షేత్రాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులకు పట్టాలు, రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా బహిరంగసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి పాలనలో ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపరులు, అక్రమాలర్కులకు బిజెపి అండగా నిలుస్తోందని, ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. హిందుత్వ ఎజెండాతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజ్యాంగ, లౌకిక వ్యవస్థ భ్రస్టుపట్టిస్తున్నారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని, కార్మిక చట్టాలను రద్దుచేసి వారి హక్కులను కాలరాస్తున్నారని, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలతో ప్రజల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా మాట్లాడుతూ, రాష్ట్రంలో 2.99లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన కేసీఆర్ సర్వేతోనే కాలం వెల్లదీస్తున్నాడని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల క్రమబద్ధీకరణ, పోడు భూముల సమస్య, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యను ఏండ్లు గడుస్తున్నా పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో రాష్ట్ర స్థాయి ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలు, సంఘాలకతీతంగా ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు తరళిరావాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు జి.వీరస్వామి, వట్టికొండ మల్లికార్జునరావు, కె.రత్నకుమారి, నాయకులు తోట రాజు, గుమ్మడి సాగర్, సంపతావు, రాంచందర్, సలిగంటి బాబు, బాగం మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెతులను సకాలంలో ఆదుకోవాలి

## ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బట్టు ప్రసాద్, కందగట్ల సురేందర్




**ఇల్లందు జూన్ 04 (మనం న్యూస్):** ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం గుండాల మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో ఏఐకెఎంఎస్ గుండాల మండల అధ్యక్షులు కోరం సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలభారత రైతుకూలీ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షు కార్యదర్శ లు బట్టు ప్రసాద్ కందగట్ల సురేందర్ మాట్లాడుతూ రైతు ఈ దేశానికే వెన్నుముక అని చెప్పే పాలక ప్రభుత్వాలు రైతును ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యతలు చెందాయని విమర్శించారు. రైతులకు ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే వారి చేతికి ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు.కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, మార్కెట్లోకి రాకోకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతు ఏకకాలంలో రుణమాఫీని ప్రభుత్వం చేయాలని డిమాండ్ చేశారు .కానీ దప దఫాల పేరుతో వాళ్లను రుణ విముక్తులు చేస్తామని చెప్పడంలో వాస్తవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా పోడు భూములకు 11,50,000 లక్షల ఎకరాలకు పట్టాలిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు ఆచరణలో రైతులకు మొండి చేయి చూపెడుతున్నాడని పాలక ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు.రైతులకు సకాలంలో బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు.నిధులు నియామకాలు ఉద్యోగాల పేరుతో తెచ్చుకున్న తెలంగాణ రైతుల ఆత్మహత్యలతో అర్ధనాథాలతో తెలంగాణ తెల్లారుతోందని ఈ సందర్భంగా వాళ్ళ మనోవేదనను వ్యక్తం చేశారు.తెలంగాణ త్యాగాల బిడ్డల ఆత్మగౌరవాన్ని కుటుంబ భోగాలుగా మలుచుకున్న కేసీఆర్ కపట నాటకాన్ని ప్రజలు రైతులు అర్థం చేసుకోవాలనిఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ద్వద్వనీతిని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర దేశ పాలక ప్రభుత్వాలు కార్పొరేటు శక్తులకు గొడుగు పడుతూ రైతులను నట్టేట ముంచుతూ దేశ రాష్ట్రాలను తెగ నమ్ముతున్నాయని ప్రైవేటు వ్యక్తుల చేతిలో కీలుబొమ్మలై ప్రభుత్వ ఆస్తులను అప్పనంగా కార్పొరేటు బడా పెట్టుబడుదారులకు తాకట్టు పెడుతున్నారని ఈ సందర్భంగా ప్రభుత్వాలపై మండిపడ్డారు.ఈ సమావేశంలోఅఖిల భారత రైతు కూలీ ఏఐకేఎంఎస్ గుండాల మండల కమిటీ నాయకులు పూనెంరంగన్న,ఈసంమంగన్న,ఈసం కృష్ణ,గడ్డం లాలయ్య,పాయం ఎల్లయ్య,పూనెం నర్సయ్య,గొగ్గెల శ్రీను, వాగబోయిన సుందర్ రావు,ఊకే బాబు,కల్తి నరసింహారావు,బానోతు లాలు, వజ్జ ఎర్రయ్య, జర్పుల కిషాన్,పూనెం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండల కేంద్రంలో సురక్ష దినోత్సవం

**మధిర, జూన్ 4(మనం న్యూస్)** :తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైరా నందు జరిగిన ర్యాలీ లో పాల్గొన్న అనంతరం, చింతకాని మండల కేంద్రంలోని రైతు వేదికలో చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిల వెంకన్న పోలీసులు అందిస్తున్న సేవల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డయల్ 100, సైబర్ నేరాలు,షీటీం,నేరాల అదుపులో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్పందించే అంశాలపై అవగాహన కల్పించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేస్తున్న తీరును ఆయన వివరించారు.సాకేంతిక పరిజ్ఞానంతో నేరగాళ్ళను పట్టుకుని నేరాలను అదుపు చేసే విధానాన్ని పోలీసులు సాధించిన విజయాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతకాని పోలీస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో విద్యారంగం : సండ్ర




**సత్తుపల్లి టౌన్, జూన్ 4 ( మనం న్యూస్ ):**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతో కేటాయించిన నిధులు, మన ఊరు మనబడి బస్తీ వంటి పథకాల వల్ల అభివృద్ధి పథంలో విద్యారంగం పయనిస్తుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాత సెంటర్ ఓల్ యూపీఎస్ నందు ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ, తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల ప్రత్యేకతలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 26,815 పాఠశాలల్లో 23 లక్షల 35 వేల 952 మంది విద్యార్థుల ఉన్నత స్థితికి దోహదపడే విధంగా ఆంగ్ల మాధ్యమంలో గుణాత్మక విద్యా బోధన, ఉదయం రాగి జావ,సన్న బియ్యంతో వివిధ పోషకాలతో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్కులుఏకరూప దుస్తులు పంపిణీ, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్కొక్క విద్యార్థికి 1,25,000 ఖర్చుతో కూడిన 930 గురుకులాలు, పాఠశాల ఆధునికరణకు మన ఊరు, మన బస్తి మన బడి పథకంలో భాగంగా 26,065 పాఠశాలలో 7,299 కోట్లతో 12 విభాగాల్లో పాఠశాలల్లో మౌలిక వసతులు, టీ సాట్ ద్వారా ఆన్లైన్లో టెస్ట్ పుస్తకాలు, డిజిటల్ క్లాసులు తదితర అనేక సౌకర్యాలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని వెంకట వీరయ్య తెలిపారు. ఖమ్మం జిల్లాలో అత్యుత్తమ విద్యా బోధన గావిస్తూ, మన ఊరు మనబడి పథకం కింద ఎంపికై, మరల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రధానమంత్రి శ్రీ పథకానికి ఎంపికైన సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరి ప్రసాద్ ను, ఉపాధ్యాయులను సిబ్బందిని అభినందించారు. పాఠశాల విద్యార్థులనమోదు, హాజరు, నిలకడ పెంపుదలకోసం కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులను ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పీటీసీ కుసుంపూడి రామారావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు, అద్దంకి అనిల్, మట్ట ప్రసాద్, మల్లూరు అంకమ్మరాజు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా గ్రానైట్ రాళ్ల తరలింపు

## అదుపు తప్పితే ప్రాణాలు గాలిలో కలిసె



**ముదిగొండ, జూన్ 4(మనం న్యూస్) :** ముదిగొండ గ్రానైట్ పరిశ్రమలకు నిలయం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి క్వారీల నుండి విచ్చలవిడిగా, గ్రానైట్ రాళ్ళను అ ్ర క్ ఎ్ ం ం గా తరలిస్తున్నారు. లారీలపై ఎలాంటి రక్షణ లేకుండా తరలిస్తూ ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. దీంతో ఈ రోడ్డు కూడా ప్రయాణించే ప్రయాణికులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుంది. గ్రానైట్ రావాలని తరలిస్తున్న సమయంలో వాటికి ఎలాంటి రక్షణ లేకుండా అతివేగంగా తీసుకువెళ్తున్నారు. దీంతో రోడ్లపై గ్రానాటి రాళ్ల పడి ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో ముదిగొండ నుండి వెంకటగిరి అడ్డ రోడ్డుకు తీవ్ర గ్రానైట్ వ్యర్థాలతో తరలిస్తున్నారు. రోడ్డుపై దుమ్ము ధూళి ఎప్పుడైతే వస్తుందో ప్రమాదాలకు నిలయంగా మారింది. గ్రానైట్రాళ్లకి ఇప్పటికైనా సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ప్రజలు కోరుకుంటున్నారు.



# ముత్యాలమ్మ తల్లి గుడి నిర్మాణానికి మంత్రి పువ్వాడ విరాళం

## 50వేల రూపాయల నగదును అందజేసిన పీఏ రవికిరణ్

**ఖమ్మం, జూన్ 4(మనం న్యూస్) :** రఘునాథపాలెం మండలం లచ్చిరామ్ తండాలో నూతనంగా నిర్మాణమవుతున్న ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్టకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విరాళం ప్రకటించారు. ఆ నగదును క్యాంపు కార్యాలయంలో పీఏ చిరుమామిళ్ల రవికిరణ్ గుడి ప్రతిష్ట కమిటీ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ వారు మంత్రి పువ్వాడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠ కమిటీ నిర్వాహకులు రాంబాబు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.